మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 14 ఏప్రిల్ 2024 పేజీలు 8

## డిసిసి బ్యాంక్ రికవరిపై సహకారశాఖ

# కన్నెర్ర



- మక్తల్ సింగిల్ విండోలో రూ॥ 5 కోట్ల పై చిలుకు బకాయిలు
- డైరక్టర్ పదవి నుండి ఎందుకు తొలగించరాదని సంజాయిషీ నోటీస్
- డిసిసిబి చైర్మన్ నిజాం పాషాకు పదవి గండం తప్పదా?
- ఇదే బాటలో మరో ముగ్గురు డిసిసిబి డైరక్టర్లకు ఉద్వాసన తప్పదా?

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రైతుల ఆర్థిక పరిపుష్టికి ఎంతగానో దోహదపడే సింగిల్ విండో ఋణలను అందజేచేసిన సహకార సంఘాలు తిరిగి ఋణాలను రికవరి చేయడంలో ఘోరంగా విఫలం అయ్యాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటి వరకు వివిధ సొసైటీల క్రింద రైతులకు అందించిన ఋణాలను సకాలంలో రికవరి చేయకపోవడంతో డిసిసి బ్యాంక్ రికవరిపై సంబంధిత రాష్ట్ర సహకార శాఖ కన్నెర్ర చేసింది. ఎన్నో ఏళ్ళుగా పేరుకపోయిన ఋణాల బకాయిలు వసులు కాక బ్యాంక్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. సింగిల్ విండో చైర్మన్లు, డిసిసిబి డైరక్టర్లు చెప్పిందే వేదంగా గత టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో అధికారుల పనితీరు కొనసాగింది. రైతుల నుండి బకాయిలు వసూళ్ళకు చాలా చోట్ల పాలకమండలి సభ్యులు మొకాళ్ళు అడ్డడంతో రికవరీ తీవ్ర జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలోనే స్వయంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ చిట్యాల నిజాం పాషా ప్రతినిధ్యం వహిస్తున్న మక్తల్ సింగిల్ విండో సొసైటీలో రైతులకు ఇచ్చిన ఋణాలు కోట్లల్లో ఉన్నాయి. అధికారిక లెక్కల ప్రకారం మక్తల్ సింగిల్ విండో సొసైటీ పరిధిలో రూపాయలు 5 కోట్ల 9 లక్షల రూపాయలు ఇంకా వసులు కావలసి ఉంది. తీసుకున్న ఋణాలు తిరిగి చెల్లించడంలో మక్తల్ సింగిల్ విండో సొసైటీ ఘోరంగా విఫలం అయింది. దృష్ట్యా అక్కడ సింగిల్ విండో చైర్మన్‌గా వ్యవహరిస్తున్న నారాయణపేట జిల్లా డిసిసిబి డైరక్టర్ చిట్యాల నిజాం పాషాను బాధ్యున్ని చేస్తూ ఈ విషయంలో డిసిసిబి డైరక్టర్‌గా ఆ పదవి నుండి ఇందుకు డిస్ క్వాలిఫై చేయరాదో సంజాయిషీ ఇవ్వాలని రాష్ట్ర కో-అపరేటీవ్ రిజిస్టర్, రాష్ట్ర కమీషనర్ నోటీసులు జారీ చేశారు. ఇంతవరకు ఎన్ని బకాయిలు చెల్లించారు. ఇంకా ఎంత చెల్లించాల్సి ఉంది. తగు వివరాలతో కూడిన సంజాయిషీని ఇవ్వాలని ఇదే చివరి నోటీసు అని భావించాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో డిసిసిబి చైర్మన్ నిజాం పాషాకు పదవి గండం తప్పదా అనే కోణంలో రాజకీయ విశ్లేషకులు తర్జన భర్జన పడుతున్నారు.

డిసిసిబి చైర్మన్‌తో పాటు డైరక్టర్లుగా అనేక

2లో

## గ్రామస్తులతో డీకే అరుణ

# చాయ్ పే చర్చ

### - బిజెపిలో చేరిన బి.ఆర్.ఎస్ నాయకుడు



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** పాలమూరు బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గ్రామస్తులతో చాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్నారు.నరేంద్ర మోడీ సాధ్యంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని అలాంటి దేశ ప్రధానికి ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆమె కోరారు .రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పాలమూరు బిజెపి అభ్యర్థిగా పోటీ

మిగతా 2లో

## రేపటి నడిగడ్డ జలదీక్షను జయప్రదం చేయండి

### - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాలప్రతినిధి, మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లాకు త్రాగునీటి సమస్య తీర్చాలంటు ఈ నెల 15న నడిగడ్డ జల దీక్ష కార్యక్రమం చేపట్టనున్నట్లు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతంజిల్లాలో తాగునీటిసమస్య తీవ్రరూపం దాల్చనుంద న్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నరాయణపూర్ డ్యామ్ నుండి 5 టీఎంసీల నీటిని కృష్ణ నదికి విడుదల చేయాలనే డిమాండ్ తో ఈ నడిగడ్డ జలదీక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. 15న ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ లో జరగబోయే జలదీక్షకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరీష్ రావు హాజరు కానున్నట్లు తెలిపారు. జలదీక్షకు బీఆరెస్ పార్టీ శ్రేణులు, రైతులు, నడిగడ్డ ప్రజలు భారీగా హాజరు కావాలని కోరారు.

## పదేండ్లలో విధ్వంస పాలన,

# నీచ రాజకీయాలు చేసింది మీరే

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- విధ్వంసం సృష్టించి నీచ రాజకీయాలకు నాంధి పలికారు
- సిబిఐ ఈడి పుణ్యమా అని మీ చరిష్మా దేశం మొత్తం తెలిసింది.
- ఫోన్ ట్యాపింగ్ మచ్చ తుడుచుకొనే ప్రయత్నంతో రేవంత్ రెడ్డి పై ఆరోపణలు
- మాది ధర్మబద్ధమైన ప్రజాస్వామ్య ప్రభుత్వం




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** పందేండ్లలో విధ్వంస పాలన, నీచ రాజకీయాలు చేసింది కల్వకుంట్ల కుటుంబమే అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. స్వాతంత్ర భారతదేశచరిత్రలో ఏ రాజకీయ పార్టీ కూడా చేయని నీచపు రాజకీయాలకు నాంధి పలికే విధంగా బిఆర్ఎస్ చరిత్ర సృష్టించింది అని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద అభాండాలు వేయడం కేటిఆర్‌కు తగదని, ముఖ్యమంత్రి డిల్లీ పెద్దలకు 2500 కోట్ల రూపాయలు చెల్లించారని కేటిఆర్ ఏ ఆధారాలతో అన్నారని ఆయన ప్రశ్నించారు. అమెరికా నుంచి వచ్చినప్పుడు నీ ఆస్తులు ఎన్ని, ఇప్పుడు నీ ఆస్తులు ఎన్ని ఈ విషయం లో లైడిటెక్టివ్ కు సిద్ధమా అని కేటిఆర్‌కు సవాల్ చేశారు. తన మీద పడ్డ బురదను కడగడానికి ఇతరుల మీద బురదజల్లే పని అవివేకమే అవుతుంది అని ఆయన హితవుపలికారు. ఫోన్ ట్యాపింగ్ అనే బూచిని చూపించి ఎంతమంది వ్యాపారస్తులను, ప్రశ్నించే ప్రజాసంఘాల నాయకులను, ఉద్యమ కారులను అణచివేత చేయడం కన్నా హేయమైన పని ఏమైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా ఎన్ని వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రంలో పోలిస్ అధికారుల ను వాడుకొని, ఎక్కడికెక్కడికి చేరవేశారో ఆ విషయంలో లైడిటెక్టర్ కు కేటిఆర్ వస్తే ప్రజలు హర్షిస్తారు అని ఆయన సవాల్ చేశారు. నిజాలు నిగ్గు తేల్చిన తర్వాత కేసిఆర్ కేటిఆర్ సహా బాధ్యులందరిపైనా చర్యలు ఉంటాయి అని ఆయన స్పష్టం చేశారు. షాడో సియంగా ఉన్న కేటిఆర్‌కు తెలియకుండా రాష్ట్రంలో చీమ చిటుక్కుమందా?? ఏ అధికారి అయినా ట్రాన్స్ఫర్ అయ్యారా? ఏఅధికారి అయినా కేసిఆర్ కేటిఆర్ మాటను జవదాటారా అని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలోని ఈడి, సిబిఐ పుణ్యమా అని కవిత అరెస్టు తో దేశవ్యాప్తంగా మీ కల్వకుంట్ల చరిత్ర వెలుగులోకి వచ్చింది అని ఆయన గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ సంబంధించి, సంబంధం లేని వ్యక్తుల మీద బురదజల్లే ప్రయత్నం ధర్మబద్ధమైన రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని, దొంగల పైన మాత్రమే అది కూడా ఆధారాలు ఉంటే తప్పకుండా చర్యలు ఉంటాయి అని ఆయన స్పష్టం చేశారు. అనవసరమైన అభియోగాలు మోపే అవసరం మా ప్రజా ప్రభుత్వానికి లేదు అని, ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సమన్వయకర్త సంపత్ కుమార్,ఓబిసి కార్పోరేషన్ చైర్మన్

మిగతా 2లో

## కన్నెర్ర

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరాలు అనుభం ఉన్న నారాయణపేట డిసిసిబి డైరక్టర్ డా॥ నర్సింహా రెడ్డితో పాటు మరో ముగ్గురు సింగిల్ విండో డైరక్టర్లకు కూడా ఉద్వాసన తప్పదు అని బ్యాంక్ అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా రికవరీ విషయంలో రాష్ట్ర ఉన్నత అధికారుల నుండి చైర్మన్‌తో పాటు పలువురు డైరక్టర్లకు రాష్ట్ర సహకార శాఖ కమీషనర్ నుండి నోటీసులు రావడంతో ఈ విషయం వెలుగులోకి రాకుండా డిసిసి బ్యాంక్ ఉన్నత అధికారులు జిల్లా సహకార అధికారులు గోప్యంగా ఉంచినట్లు సమాచారం. ఏది ఏమైన మహబూబ్‌నగర్ జిల్లా సహకార బ్యాంక్‌లో రికవరీలో అలసత్వం వహించిన పాలక మండలితో పాటు డిసిసిబి సిబ్బంది పై కూడా వేటు తప్పదు అని పలువురు అంటున్నారు.

## చాయ్ పే చర్చ

(మొదటిపేజీ తరువాయి)



చేస్తున్నానని ప్రతి ఒక్కరూ తమ ఓటుతో ఆశీర్వదించాలని గ్రామస్తులను కోరారు. అంతకుముందు బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి డీకే అరుణమ్మ సమక్షంలో బిజెపిలో చేరారు.కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కురువ రమేష్, దశరథ్, గుబ్బ శ్రీనివాసులు, ఎర్ర వెంకటన్న, గొల్ల శ్రీకాంత్, ఆకుల అంజన్న, దేవన్న తదితరులు ఉన్నారు.

## దేవరకద్ర కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా గోపన్ పల్లి కోట్ల శ్రీకాంత్ రెడ్డి నియామకం



**దేవరకద్ర (కౌకుంట్ల )మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం దేవరకద్ర మండలంలోని గోపన్‌పల్లి గ్రామానికి చెందిన కోట్ల శ్రీకాంత్ రెడ్డి కి దేవరకద్ర కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డికి, మండల అధ్యక్షుడు అంజిల్ రెడ్డికి, టీ పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి కి , కౌకుంట్ల మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డికి, కౌకుంట్ల కిషన్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నీచ రాజకీయాలు చేసింది మీరే

(మొదటిపేజీ తరువాయి)

శ్రీకాంత్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, ఎన్ పి వెంకటేష్, సిజె బెనహర్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, యన్ ఎస్ యు ఐ అవేజ్, యన్ ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి ముకుంద రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహ రైస్ మిల్ ఆవరణలో జరగబోయే బీఆరెస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు వస్తున్నారు. అని మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు.బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు.తాజా/మాజీ సర్పంచ్ లు. ఉప సర్పంచ్ లు యంపి.టి.సి.లు రైతుబంధు కమిటీ. మార్కెట్ కమిటీ. సింగిల్ విండో డైరెక్టర్స్ గ్రామ కమిటీ అనుబంధ కమిటీ.యువత మహిళా విభాగం ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండీ బి.ఆర్.ఎస్ కార్యకర్తలు ప్రజలు భారీగా తరలి రావాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక అభ్యర్థికి ఓటేసి పార్లమెంట్ ల్లో పాలమూరు గోతుక వినిపిద్దామని అన్నారు.

# దేవరకద్రలో పార్లమెంట్ ఎన్నికల్ల సనహసమావేశం

## - పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి









**దేవరకద్ర. కౌకుంట్ల. మేజర్‌న్యూస్:** దేశంలో లేని పథకాలు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చింది.అని ఈసారి కలిసి కట్టుగా నిలబడి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని మాజీ ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేవరకద్ర లోని శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసినయువంటి. బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి దేవరకద్ర కౌకుంట్ల .మండలాల కార్యకర్తల సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజేందర్ రెడ్డి,అంజయ్య యాదవ్.చెట్టెం. రామ్ మోహనరెడ్డి హాజరై పాల్గొనీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ వందరోజుల పాలనలోనే ప్రజలకు ఎన్నో కష్టాలు వచ్చాయి.అని మంచినీళ్లు సరిగ్గా రావడం లేదు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేశారు. బాండు పేపర్లు రాసిచ్చి మరీ మోసం చేశారు. రైతులకిచ్చిన హామీలు నెరవలేరలేదు. రైతు బంధు 5 ఎకరాల వారికి ఇంకా రాలేదు. కొనుగోలు కేంద్రాలు ఇంకా ఏర్పాటు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న రైతులకు మద్దతు ధర వెంటనే ఇస్తూ ధాన్యం కొనుగోలు చెయ్యాలి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి పంటలు వేసి నీళ్లు కరెంటు లేక ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి 4 వేల పింఛన్ ఊసే లేదు. నిరుద్యోగభృతి ఎప్పుడు ఇస్తారని అడిగితే ఆ హామీనే ఇవ్వలేదని అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలాడుతున్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చేతకాదు, పొసరితహామీలు అమలు చేయరు. కారుగుర్తు కు ఓటు వేసి మన్నే శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీతో మనం గెలిపించుకోవాలని వారు అన్నారు. గెలిపించండి కార్యక్రమంలో.ఎంపీపీ.రామ శ్రీకాంత్ యాదవ్ జెడ్పీటీసీ. అన్నపూర్ణ. శేఖర్ రెడ్డి. నరేందర్ రెడ్డి.వివిధ గ్రామాల సర్పంచుల. బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఓటు పై పోలీస్ కళా బృందం అవగాహన కార్యక్రమం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు వడ్డేపల్లి మండలం లోని మద్దూరు గ్రామం నందు ఎస్సై సంతోష్ అధ్వర్యంలో షి టీమ్,పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు సి విజిల్ యాప్ గురించి యువకులకు ఎన్నికల కోడ్ నియమాలు, ఓటు హక్కును ఏలాంటి ప్రలోబాలకి లోనూ కాకుండా వినియోగించుకోవడం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామ ప్రజలందరూ ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని, గ్రామం లో ప్రశాంత వాతావరణంలో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోబాలకు లోనూ కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. రైతులు, ఇతర వ్యాపారాలు చేసే వారు ఎవరు కూడ 50 వేల కు మించి నగదు రవాణా చేయవద్దని, ఎవరైన అంతకు మించి నగదు గాని, బంగారం గాని రవాణా చెస్తే వాటికి సంభందించిన రశీదులు, సేల్స్ బిల్లులు తమ వెంట ఉంచుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగ గ్రామలలో ఎవరైన ప్రశాంత వాతావరణం ను చెడగొట్టి గొడవలు సృష్టించే వారి పై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు .ఎవరైనా గ్రామంలో ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి దృష్ట్యా నగదు, మద్యం, కానుకలను బహుమతుల రూపంలో ఇవ్వడం, భయభ్రాంతులకు గురి చేయడం వంటి చేస్తే వాటిని ఫోటో, వీడియోస్ తీసి తమ మొబైల్స్ లలో ప్లే స్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకొన్న సి- విజిల్ యాప్ లో అప్లోడ్ చేసి పిర్యాదు చేస్తే సంభందిత అధికారులు 100 నిమిషాల లోపు చర్యలు తీసుకుంటారని అన్నారు. కళా బృందం సభ్యులు మాట్లాడుతూ విలువైన ఓటును ఎవ్వరు కూడ డబ్బులకు అమ్ముకోవద్దని, ఓటు యొక్క ప్రాముఖ్యతని గూర్చి పాట రూపంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళా బృంద%శీ% సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ రాదమ్మ, హన్మంతు, కృష్ణ, రామాంజనేయులు, సిబ్బంది పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఆర్ఎంపీ డాక్టర్ మృతి

**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** అడవిపంది ఢీ కొట్టడంతో ఆర్ఎంపీ డాక్టర్ కింద పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన వనపర్తి మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామంలో చోటుచేసుకుంది . వనపర్తి జిల్లా పానుగల్ మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన రమేష్ (33) వనపర్తి పట్టణ కేంద్రంలో మర్రికుంట కాలనీలో ఆర్ఎంపీ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 1న తన సొంత పనుల నిమిత్తం దత్తాయపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గ్రామ శివారులో ఒక అడవి పంది అడ్డు రావడంతో అడవి పందిని తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి తలకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాదులోని నిఖిల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం మరణించాడు. మృతుని భార్య నర్మదా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని రూరల్ ఎస్సై అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆత్మీయ కృతజ్ఞతలు



**నారాయణపేట మేజర్‌న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి పేట జిల్లా రైతులకు సాగునీరు మరియు త్రాగునీరు అందించే నారాయణ పేట – మక్తల్ – కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టుటకూ నిధులు మంజూరు చేసి కోస్గిలో శిలాఫలకం వేసి జిల్లా రైతులకు లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తాం అని భరోసా కల్పించినందుకు జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా ఈ నెల 15 న పేట జిల్లాకు వస్తున్న సందర్భంగా వారికి ఆత్మీయ కృతజ్ఞతలు జిల్లా రైతుల పక్షాన తెలిపారు.జిల్లా రైతుల చిరకాల కోరిక సాగునీరు అందించే ఈ ఎత్తిపోతల పథకం చేపట్టుటకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు.

## టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గండి బాల్ రాజ్



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన గండి బాల్ రాజ్ మాదిగకు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గండి బాల్‌రాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇవ్వడం ఎంతో సంతోషకరం అందుకని ఇటిక రాజు మాదిగ సిర్సనోళ్ళ బాల్ రాజ్ మాదిగ గుండా రమేష్ మాదిగ కి కృతజ్ఞతలు తెలుపుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి నా వంతుగా కృషి చేస్తనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు సింగపాగ జంగయ్య మాదిగ భాషపంగు సత్యం మాదిగ టీఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ టీఎమ్మార్పీఎస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు పారుపల్లి వెంకటయ్య మాదిగ సూర్యాపేట టీఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్ మాదిగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పెట్ జిల్లాలో ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** నారాయణ పేట జిల్లాలో అన్ని మండలాల్లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. గత కొన్ని రోజులుగా భుగభగలాడుతున్న భానుడు శాంతించాడు. కొన్ని రోజుల క్రితం భారీగా 43 డిగ్రీల సెల్సియస్ చేరొకొని నమోదైన గరిష్ట ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గిపోయాయి. ఎండ తీవ్రత తగ్గి చల్లటి గాలులు వీస్తుండటంతో జనం కొద్దిగా చల్ల బడ్డారు. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతూ వచ్చాయి. ఒకవైపు అత్యధిక ఉష్ణోగ్రతలు, మరోవైపు ఉక్కపోత ప్రభావంతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలకు గత మూడు రోజులుగా వాతావరణం చల్లబడటంతో కొంత ఉపశమనం కలిగింది. పేట లో నిన్న వాతావరణం 27 డిగ్రీల సెల్సియస్ కి చేరింది, రేపు, ఎల్లుండి కూడా వాతావరణం సాధారణంగా చల్లగానే ఉంటుందనీ వాతావరణ శాఖ అధికారులు తెలిపినారు.

## అంబేద్కర్ జీవితం ఆదర్శ ప్రాయం

### - జిల్లా న్యాయసేవాధికార సంస్థ వనపర్తి ఛీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బాలనాగయ్య



**వనపర్తి రాజీవ్‌చౌక్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం ఆదర్శ ప్రాయమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ వనపర్తి ఛీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్. బాలనాగయ్య అన్నారు. లోక్‌అదాలత్ సంస్థ ఆధ్వర్వంలో వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ జయంతిని పురస్కరిం చుకొని విద్యార్థులకు న్యాయ విజ్ఞన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలనాగయ్య మాట్లాడుతూ భారత దేశంలోని ప్రతి పౌరునికి అనేక రకాలుగా ఉపయోగపడే రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారని ప్రపంచ మేధా వులలో అంబేద్కర్ అగ్రగణ్యుడని ఆయనను విద్యార్తులు స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. న్యాయవాదుల సంఘం ఉపాద్యక్షులు కృష్ణయ్య మాట్లాడుతూ లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు కార్యక్రమాలు, మహిళా చట్టాలను వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు నూర్ జహాన్, ఉపాధ్యా యులు చెన్న పద్మ, విద్యార్థులు, లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

## మరోసారి మోడీ సర్కార్ రాబోతున్నది : మంత్రి చంద్రశేఖర్



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ నోటి ప్రచారం ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మీడియా ప్రచారం ద్వారా భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం వ్యూహాలు ,ప్రణాళికలు సిద్ధం చేసుకుని గెలుపు కోసం పని చేయాలని అన్నారు. బూత్ మేనేజ్మెంట్ ప్రతి ఇంటికి మూడుసార్లు ప్రచారం చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి అనుకూలమైన వాతావరణం ఉన్నందున, దేశాన్ని విశ్వ గురువుగా నిలిపేందుకు నరేంద్ర మోడీ మరోసారి మోడీ సర్కార్ రాబోతున్నదని అన్నారు. భారతీయ జనతా పార్టీ దేశంలో 400 సీట్లు పైగా గెలవబోతున్నదని అందులో నాగర్కర్నూల్ పార్లమెంటు ఒకటని అన్నారు. నాగర్కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో నాలుగు లక్షల పైగా కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. బూతు అధ్యక్షులు ప్రతి బూతులో 370 పైగా మెజార్టీ వచ్చేటట్టు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, క్లస్టర్ ఇంచార్జ్ బంగారు శృతి, పార్లమెంటు ప్రబారి అశోక్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్, బలిగేర శివారెడ్డి ,మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మరియూ జిల్లా మోర్చాలు,కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## విజయవంతమైన మెగా వైద్య శిబిరం





**బిజినపల్లి మేజర్ న్యూస్ :** సందడి కిష్టమ్మ – రాఘవరెడ్డి మెమోరిట్రస్టు మరియు హైద్రాబాద్ యశోదా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నాడు వట్టె%శే% జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 8గంటలకే ప్రారంభమైన ఈ శిబిరంలో వట్టె%శే%తో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ వ్యాధులకు సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణులతో చికిత్స తీసుకున్నారు. గుండె, ఎముకలు,గర్భాశయ, స్త్రీ, పిల్లల, గ్యాస్ట్రిక్,తదితర వైద్యనిపుణులు పర్యవేక్షణలో ఉచితంగా ఈసీజీ, టుడి ఇకో,ఎముకల పరీక్ష, అబ్డామిన్ తదితర పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిభిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు సందడి ప్రతాప్ రెడ్డి సోదరులు, సందడి దేవేందర్ రెడ్డి లు కిష్టమ్మ – రాఘవ రెడ్డి దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. సందడి ప్రతాప్ రెడ్డి ప్రసంగిస్తూ గత దశాబ్ద కాలంగా విద్య, వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలతో ట్రస్టు నిస్వార్థ సేవ చేస్తుందని, వట్టెమ్ అభివృద్ధిలో తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తామని అన్నారు. యశోదా హాస్పిటల్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, వైద్య శిభిరం సమన్వయకర్త శ్రీధర్ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల ముంగిటనే తమ సేవలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. %వీజూ% భాస్కర్ రెడ్డి, హెడ్మాస్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ ట్రస్టు సేవలను కొనియాడారు. సందడి నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, జక్ పాల్ రెడ్డి, భాస్కరా చారి,ఎంపీటీసీ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జలదీక్షలతో.. ఉన్న జలాలు కూడా ఆవిరి అయిపోతాయి

### - కాంగ్రెస్ గద్వాల పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్



**గద్వాల మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ అవినీతి చూడలేక. వాన దేవుడు కుడా మీ మీద కోపంతో సరైన వర్షాలు కురువలేదు. బిఆర్ఎస్ జలదీక్షలతో ఉన్న జలాలు కూడా ఆవిరి అయిపోతాయి. జల దీక్షలో పాల్గొనేందుకు సిద్ధమైన ఎమ్మెల్యే అసలు కరువుకు కారణం ఎవరో తెలిసే మాట్లాడు తున్నారా...? వర్షా కాలంలో ఉన్న ప్రభుత్వం ఎవరిదని గద్వాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకులపై ధ్వజమెత్తారు. వాన దేవుడు కూడ చివరికి మీ మీద మీ బిఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలను చుడాలేక కోపంతో వర్షాలు రాకుండ చేశాడన్నారు. సాగు నీరు, త్రాగునీరు గురించి మాట్లాడే ముందు జూరాలలో 2టిఎంసి నీళ్లను ఎందుకు తరలించిండ్రో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కేవలం మీరు చేసే సూఫ్ టాఫ్ లకు నడిగడ్డ ప్రజల సాగు, త్రాగు నీటి ఎద్దడి కారణం మీరు కదా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. నీటి ఎద్దడిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపుగా జిల్లాకు 1.89 కోట్ల రూపాయలను గద్వాల జిల్లా ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులకు గురి కాకుండా 1.89 కోట్లు తాగునీటి కోసం జోగులాంబ గద్వాల జిల్లాకు కేటాయించిందని, చిత్తశుద్ధి గల ప్రభుత్వం,యుద్ధ ప్రాతిపదకన చర్యలు తీసుకొని పనులు మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లతిపురం వెంకట్రామిరెడ్డి,మాజీ కౌన్సిలర్లు భాస్కర్ యాదవ్,తుమ్మల నర్సింహులు యాదవ్,డిటిడిసి నర్సింహులు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ పెదొడ్డి రామకృష్ణ, ధరూర్ కుర్వ శ్రీనివాసులు,గుడ్డెందొడ్డి నర్సింహులు తదితరులు ఉన్నారు.

## బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్‌ను గెలిపించాలని ప్రచారం : మండల బిజెపి అధ్యక్షుడు సలేశ్వరం



**లింగాల, మేజర్ న్యూస్:** దేశంలో సుస్థిరమైన, సమర్థవంతమైన పాలన దేశంలోనే అతిపెద్ద పార్టీ అయినా బిజెపితోనే సాధ్యమని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రజలకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. దేశంలో మోడీ హవా కొనసాగుతున్నదని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి ఢిల్లీలో కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు భవ్యమైన రామ మందిర నిర్మాణాన్ని చేపట్టిన ఘనత ఆయనకి దక్కింద న్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అందులో భాగంగానే గ్రామాల్లో పీఎం సడక్ యోజన ద్వారా గ్రామీణ విస్తారమైన రోడ్ల నిర్మాణం, సిసి రోడ్లు , డ్రైనేజీలు, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, ప్రతి ఇంటికి మరుగుదొడ్లు పూర్తిగా కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామీణ అభివృద్ధి జరుగుతున్నదని అన్నారు.దేశంలో మరొక్కసారి మోడీ సర్కార్ రావాలి 400 సీట్లు దాటాలి అనే లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలు తీసుకెళ్లి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతదేశానికి మోడీ కావాలి నాగర్ కర్నూల్ అభివృద్ధికి భరత్ ప్రసాద్ కావాలని నినాదంతో గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

## భారీగా పెరిగిన బంగారం ధరలు



**నారాయణపేటటౌన్ మేజర్ న్యూస్:** నారాయణ పేట జిల్లా బంగారం అంటేనే ఎంత స్పెషల్ గా ఉంటుందో అందరికీ తేసిందే అలాంటి పేట మార్కెట్ లో బంగా రం ధరలు రోజురోజుకు భారీగా పెరుగు తున్నాయి. తగ్గేదేలే అంటూ రికార్డు స్థాయి కి చేరుకున్నాయి. అయితే, గత కొన్ని రోజు లుగా బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయి తప్పితే.. కిందకి దిగిరావడం లేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం, వెండి ధరలు ఆల్ టైం రికార్డు స్థాయి ధర పలుకుతోంది.భారీగా పెరిగిన బంగారం, ధర తులం 75200 రూపాయలకు చేరుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగా రం, వెండి ధరలు ఆల్ టైం రికార్డు స్థాయి ధర పలుకుతోంది.. బంగారం 75 వేల మార్కును దాటగా.. వెండి తౌలం 800 రూ,, మార్కును దాటింది. దీంతో కొనుగోలుదారులు ఆందోళనచెందుతున్నారు. ధరలు మరింత పెరుగుతాయన్న వ్యాపార వర్గాల అంచనాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**పానగల్ (మేజర్‌న్యూస్):** మండల పరిధిలోని జమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర గౌడ్ రవీందర్ గౌడ్ ల తండ్రి బాలయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పానగల్ మండల కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి కేతపల్లి రవి మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు జమ్మపూర్ ఎంపీటీసీ ప్రేమ్ కుమార్ నాయుడు, బ్రహ్మయ్య, నరేందర్ గౌడ్ లు శనివారం జమ్మాపూర్ గ్రామానికి వెళ్లి బాలయ్య గౌడ్ మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులతో వారు సమావేశమై పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. వారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ శెట్టి, మాజీ సర్పంచులు, నాగేంద్రం,భాస్కర్ రెడ్డి, జూపల్లి యువసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాతాళగంగలో పట్టుబడ్డ మద్యం





**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** మండలంలో ఈరోజు పాతాళగంగ ప్రాంతంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు అదేవిధంగా నంద్యాల డిస్టిక్ ఆంధ్రప్రదేశ్ %ణ ్రాజూ% వారు కలిసి తనిఖీలు నిర్వహించగా పాతాళ గంగలో క్రమ మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి 33. 7 లీటర్ల మద్యం 52 లీటర్ల బీరును బీరు సీసాలను సీజ్ చేశారు ఈగలపెంట దోమలపెంట లో అక్రమ కళ్ళు విక్రయాలు ఇస్తున్న ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసి 71 లీటర్ల కళ్ళు సీసాలను ధ్వంసం చేశారు మరియు ఒక మహిళ నాటు సారా అమ్మకాలు నిర్వహిస్తున్న మహిళా పై కేసు నమోదు చేసి సారా ను సీజ్ చేశారు.

# దేశ భక్తి గురించి మాట్లాడే అర్హత బిజెపికి లేదు

## - సిపిఎం రాష్ట్ర నాయకులు ఎంవి రమణ, సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు




**గద్వాల మేజర్ న్యూస్ :** దేశభక్తి గురించి మాట్లాడే అర్హత బిజెపికి లేదు సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం వి రమణ, సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు. గత పది సంవత్సరాల బిజెపి పాలన అత్యంత పెట్టుబడిదారి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉండి పేదలు,కార్మిక వర్గాన్ని అదొగతి పాలుజేసిందని అటువంటి బిజెపికి దేశభక్తి గురించి మాట్లాడే కనీస అర్హత లేదని సిపిఎం రాష్ట్ర నాయకులు ఎంవి రమణ, సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు విమర్శించారు. శనివారం ఉదయం స్థానిక టి.ఎన్.జి.ఓ భవనంలో వామపక్ష పార్టీల నాయకులు ఉప్పేర్ నర్సింహా,ఉప్పేర్ కృష్ణల సభాధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సుకు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద ప్రజా వ్యతిరేక నిరంకుశ పోకడలు అనుసరిస్తూ దేశాన్ని రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించిన బిజెపికి దేశభక్తి గురించి మాట్లాడే కనీస అర్హత లేదన్నారు,రైతుల సమస్యల పరిష్కరించకుండా సరిహద్దులో మద్దతు ధర కోసం పోరాడుతున్న రైతులపై కాల్పులు జరిపిన చరిత్ర బిజెపికి ఉందని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి ప్రజలకు ఉపాధి లేకుండా చేసి వారి జీవన ప్రమాణాలు తగ్గుదలకు కారణం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రం జాతీయ ఆదాయం లెక్కించి ప్రజలను మోసం చేస్తున్నదని తలసరి ఆదాయం ఎంతో దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. వైద్యంపై 5% ఉన్న జిఎస్టిని 12%కి పెంచి పేదలకు వైద్యాన్ని దూరం చేసిన బిజెపి దేశభక్తి గురించి మాట్లాడటం శోచనీయమనిఅన్నారు, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయకుండా వైద్య రంగాన్ని ప్రయివేటు పరంచేసి ప్రజల ప్రయోజనాలు తుంగలో తొక్కరాని అన్నారు దేశంలో బిజెపి పాలనలో పేదరికం, నిరుద్యోగం దళితులు మైనార్టీలపై దాడులు పెరిగాయని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తున్నదని, విద్య వైద్య రంగాలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రశ్నించే మేధావులు అభ్యుదయవాదులను చెరసాలలో బందించి బావ ప్రకటన స్వేచ్ఛను అణచి వేస్తున్నదని విమర్శించారు, విద్యారంగాన్ని కాషాయికరించి చరిత్రను వక్రీకరించి వాస్తవాలు మరుగునపరుస్తున్నదని అన్నారు కార్పొటర్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసి పేదలపై భారలు మోపుతున్నారని అన్నారు,చట్టబద్ధ రాజ్యాంగ బద్దసంస్థలను దుర్వినియోగం చేస్తూ వాటి మనుగడను ప్రశ్నార్ధకం చేసిన బిజెపి ఏ విధంగా దేశ ప్రయోజనాలను కాపాడుతుందని ప్రశ్నించారు రాజ్యాంగ విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రశ్నించే శక్తులను దేశ ద్రోహులుగా చిత్రికరిస్తున్నారని విమర్శించారు, బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రజలు కంకణ బద్దలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ జిల్లా కార్యదర్శులు ఏ.వెంకటస్వామి బి ఆంజనేయులు నాయకులు జి. రాజు, ఖాసీం నాగార్జున ఎల్లప్ప సవరన్న మల్లేష్ మస్తాన్ శేషన్న ఆశన్న రామకృష్ణ కళ్యాణ్ ప్రకాష్ జగదీశ్వరి ఉరుకుందు పాషా లక్ష్మన్న మొగులన్న ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక బిజెపిని గద్దె దించాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నిరంతరం ప్రజలను తప్ప తోవా పట్టిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపిని గద్దె దించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు శనివారం సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ, దేశంలో గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న బిజెపి ఏనాడు కూడా పేద ప్రజల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోకుండా ఆర్ఎస్ఎస్ మనువాద ఎజెండను అమలు చేస్తూ దేశంలో కుల మత ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నది మణిపూర్ మారణ హెూమంపై ఇప్పటివరకు స్పందించని నరేంద్ర మోడీ ప్రభుత్వ సంస్థలను నడపడానికి చేతకాక ప్రైవేటు వ్యక్తులైనటువంటి అంబానీ ఆదానీలకు ఒక్కొక్కటిగా అప్పచెప్తూ, స్వాతంత్ర కాలం నుండి నేటి వరకు నిర్మించుకున్నటువంటి ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ పాలనకు దాసోహమైన నరేంద్ర మోడీ ఇప్పటికే దేశాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారని ఆయన పేర్కొన్నారు ఇప్పుడు మళ్లీ మూడోసారి కూడా అధికారంలోకి నేనే వస్తానని ప్రగల్భాలు పలుకుతూ ఆయనకు వ్యతిరేకంగా ఉన్నటువంటి పార్టీలను ,ఈ.డి ,సిబిఐ ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉపయోగించుకొని ప్రతిపక్ష పార్టీల నాయకులపై దాడులు చేస్తూ ఆ దాడులకు గురైన వ్యక్తులు బిజెపిలో చేరితే వారిపై దాడులు ఆపేసి చేరని వ్యక్తులను జైలుకు పంపుతున్నటువంటి వాస్తవాలను మనం చూస్తూనే ఉన్నాం ఎవరైనా ఎలక్షన్ టైం లో చేసిన అభివృద్ధి చెప్పుకొని ఓట్లు అడుగుతారు కానీ నరేంద్ర మోడీ మాత్రం వ్యక్తిగత విషయాలైనటువంటి కులం, మతాన్ని అడ్డుపెట్టుకొని దేవుళ్ళ పేరు చెబుతూ ఓట్లు అడగడం నేడు మనం చూస్తూనే ఉన్నాము 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే బిజెపి నేతలు చెప్పటం చాలా విడ్డూరం, ఇలాంటి మతోన్మాద, ప్రజా వ్యతిరేక బిజెపి పార్టీని తిరిగి అధికారంలోకి రాకుండా ప్రజాస్వామ్యవాదులు మేధావులు ప్రగతిశీల పార్టీలు ఏకమై మళ్ళీ నరేంద్ర మోడీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు కార్య దర్శి వర్గ బి ఆంజనేయులు ఆర్ శ్రీనివాస్ దేశనాయక్ ఆంజనేయులు జిల్లా నాయకులు మల్లేష్ శ్రీనివాస్ నరసింహ శంకర్ నాయక్ ఈశ్వర్ శివ వర్మ అశోక్ కాశన్న ఏపీ మల్లయ్య పాల్గొన్నారు.

## బీసీల ఆశాజ్యోతి బీపీ మండల్ - బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బీసీల ఆశాజ్యోతి, బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ అని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి, కృష్ణ యాదవ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ 42వ వర్ధింతిని పుర స్కరించుకొని బీసీ సేన ఆధ్వర్యంలో శనివారం జడ్చర్ల పట్టణం సిగ్నల్ గడ్డ దగ్గర బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి కమిషన్ 2వ చైర్మన్ బిపి మండల్ కృషిఫలితంగానే 35సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు రిజర్వేషన్లు పొందుతున్నారని గుర్తు చేశారు. అయినప్పటికీ పాలకుల కుట్ర ఫలితంగా రిజర్వేషన్లు 20శాతం దాటడం లేదన్నారు. విద్యా, ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లను కేవలం ప్రకటనలకే పరిమితం చేసి 10 శాతం కూడా అమలు చేయడం లేదని అన్నారు. బిపి మండల్ నివేదికలోని నలభై సిఫారసులను అమలు చేస్తేనే బీసీలకు ప్రజాస్వామ్యంలో సంపూర్ణ భాగస్వామ్యం లభిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిపి మండల్ కు భారత రత్న కేటాయించాలని, ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు బోధించాలని జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్య, ఉపాధి ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక రంగాలలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు అమలు అయినప్పుడే బీపీ మండల్ కు నిజమైన నివాళు లర్పించినట్లు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు దగ్గుల బాలరాజ్, సామజిక వేత్త వడ్లని శేఖర్ యాదవ్, బీసీ సేన మండల అధ్యక్షులు బొలెమోని నిరంజన్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, బీసీసేన మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, యాదయ్య యాదవ్ సత్యం, నాగ సాయిలు, బాల్ నర్సిములు, శివన్న, రాము, మహేష్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ స్థానికులకు న్యాయం చేయాలి



**మక్తల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో గత 15 సంవత్సరాల నుండి ఎక్కడో రాజస్థాన్ నుంచి వచ్చి మక్తల్‌లో స్థిరపడి ప్రతివ్యాపారం నిర్వహిస్తున్నారు. స్థానికంగా మక్తల్ పట్టణంలో నివసించే స్థానికులకు ఏవ్యాపారం చేద్దామన్న ప్రతి వ్యాపారంలో రాజస్థాన్ వాళ్లు వచ్చి ప్రతి వ్యాపారాలలో స్థానికంగా దుకాణ సముదాయాల కిరాయిలను ఎక్కువగా మొత్తంలో చెల్లించి స్థానికులకు దక్కకుండా చేస్తున్నారని. మక్తల్ పట్టణ బైక్ ఆటోమొబైల్స్ అసోసియేషన్ సభ్యులందరూ వాపోయారు. స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారులు మక్తల్ పట్టణవాసులకు న్యాయం చేయాలని మున్సిపల్ అధికారులు రాజస్థాన్ వాళ్ళ పైన చర్యలు తీసుకోవాలని రాజస్థాన్ వాళ్లకు చోటు ఇవ్వకుండా ఇక్కడి నుండి పంపివేయాలని ఆటోమొబైల్స్ బైకుమెకానిక్ సభ్యులు వాపోయారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఆటో మొబైల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాసవి రాము, మెకానికులు కర్ని రఘు, దండు అశోక్, భీమేష్, పాతర్ చెడ్ రాము, తదితరులు పాల్గొన్నారు.

## 22న మహిళా మోర్చాకు హాజరవ్వండి

### - బిజెపి మహిళా కార్యకర్తలకు పిలుపు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** పాలమూరు పార్లమెంట్ మహిళా మోర్చా సమావేశం శనివారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల పార్టీ కార్యాలయంలో సమావేశం సభాధ్యక్షులు సాహితిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 22వ తేదీన జరగబోయే మహిళా మోర్చా పార్లమెంటు సమ్మేళనానికి సదస్సుకు పెద్ద ఎత్తున మహిళలు 10 వేల సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్లో ఉన్నటువంటి ఏడు అసెంబ్లీ నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. 22 తారీకు జరిగే సదస్సును విజయవంతం చేయడానికి కోసం రోజు మహబూబ్నగర్ పార్లమెంటు ముఖ్య మహిళా మోర్చ నాయకురాలతో సమావేశం నిర్వహించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిజెపి అభ్యర్థి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ ను గెలిపించడానికి మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని మహిళా శక్తి కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రిపరేటరీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస రెడ్డి , పార్లమెంటు ప్రబారి రాజు, గోవర్ధన్ జి, నారాయణపేట మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ ,శ్యాంసుందర్ గౌడ్, పుష్పలత , లలితమ్మ, నిరంజన్అమ్మ , విజయలక్ష్మి , పద్మ , చైతన్య , సముద్ర పాల్గొన్నారు.

## ఎంబి కన్వెన్షన్ పాంప్లెట్ విడుదల చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్న చింతకుంట. మేజర్ న్యూస్ :** మండల కేంద్రము లోనీ ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఎంబి కన్వెన్షన్ పాంప్లెట్ ను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి విడుదల చేశారు ఈ కార్యక్రమంలో %+జ% ప్రసిడెంట్ రెవ.డాక్టర్ ఐపి ఆశీర్వాదం కౌన్సిల్ నాయకులు జి.కె.రూపస్, టైటస్ రాజేందర్, శ్యామ్ రావు,భూషణం, జి.యోన.బి. తిమోతి, మారడోన, ఎస్.శేఖర్, జి.ప్రతాప్, %వావీ% రాజు, ఎస్.జయరాజ్, %ూ=%. శాంసన్ పాల్గొన్నారు.

# వెల్దండలో మండలంలో మరోసారి ఏకకాల చోరీలు

### - చెరుకూరులో 11 ఇండ్లలో చోరీలకు పాల్పడిన గుర్తు తెలియని దుండగులు

### - తాళాలు వేసిన ఇండ్లే లక్ష్యంగా దొంగల బీభత్సం





**వెల్దండ :** మండలంలో ఏకకాలం దొంగల బీభత్సం మరో మారు కొనసాగింది. మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి ఏకకాలంలో తాళాలు వేసిన ఇండ్లె లక్ష్యంగా దొంగలు చోరీలకు పాల్పడ్డారు. గ్రామంలోని ఇంటి పైన డాబా మీద నిద్రించిన కొందరి ఇండ్లలో, ఇండ్లకు తాళాలు వేసి హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్ళిన వారి ఇండ్లలో భారీ మొత్తంలో నగదు , బంగారం చోరీ చేసినట్లు భదితుల ఫిర్యాదు మేరకు వెల్దండ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంటికి తాళం వేసి ఇంటి డాబా పై నిద్రిస్తున్న దొడ్ల అల్లజీ ఇట్లో రూ . 25 నగదు , గొలి సుమిత్రమ్మ ఇంట్లో కొంత నగదు , బుర్ర రమేష్ కొంత బంగారం, లక్ష్మారెడ్డి ఇంట్లో కొంత నగదు, దశరథ రెడ్డి , నరేంద్రచారు , బుర్ర రమేష్, దేవయ్య, జంగయ్య తదితర మొత్తం 11 ఇండ్లలో చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు చోరి జరిగిన ఇండ్లను పరిశీలించి క్లూస్ టీం సహాయంతో ఆధారాలను సేకరించారు. అలాగే మొబైల్ దంపు ద్వారా చోరీ జరిగిన ప్రదేశంలో నెట్వర్క్ ఆధారాలను సేకరించారు. సంఘటన స్థలాన్ని సీఐ విష్ణు వర్ధన్ రెడ్డి , ఎస్ఐ రవి లు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు వారు తెలిపారు.

### ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ప్రభుత్వ సంపదకు

# అడ్డంగా దోచుకోవడం కాంగ్రెస్ పార్టీ ఏడో గ్యారంటీ

### - బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్




**నారాయణపేట మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాలో ప్రజాపాలన పేరుతో దోపిడి పాలన కొనసాగుతున్నదని బీఎస్పీజిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం దన్వాడ మండల కేంద్రంలోని పెద్దచెరువును సందర్శించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇసుక, ఎర్రమట్టి, ఒండ్రు మట్టి మాఫియాకు అధికార పార్టీకి చెందిన షాడో ఎమ్మెల్యే అండగా ఉండీ ప్రభుత్వ సంపదను లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ప్రభుత్వ సంపదకు అడ్డంగా దోచుకోవడం కాంగ్రెస్ పార్టీ ఏడో గ్యారంటీ అని తీవ్ర విమర్శలు చేశారు. రైతులు, నీళ్ళ పేరుతో ఒండ్రు మట్టిని అక్రమంగా తరలిస్తూ కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారన్నారు. ఇంతటి అక్రమ లూటీ జరుగుతుంటే రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు మాత్రం కమీషన్ల మత్తులో మునిగి,కనీస పర్యవేక్షణ లేకుండా అధికారపార్టీ నాయకులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రజా పాలనా? ఇందిరమ్మ పాలనా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సమాధానం చెప్పాలనిమక్తల్, సంగంబండ దొరకు అడ్డాగా మారిందని దన్వాడ పెద్ద చెరువు లక్షలు విలువైన సారవంతమైన ఒండ్రు మట్టిని అడ్డంగా దోచుకుంటున్న సంగంబండ దొర ఇసుక మాఫియా ఒండ్రు మట్టి,ఎర్ర మట్టి మాఫియాకు షాడో ఎమ్మెల్యే అండఉంటూ అక్రమ మట్టి,ఇసుక,మాఫియాను అధికార బలంతో ప్రభుత్వ సంపదను లూటీ చేస్తున్న షాడో ఎమ్మెల్యే ప్రజల పేరు చెప్పి దోపిడిచేస్తే పేట ప్రజల తిరగబడి కాంగ్రెస్ పార్టీని త్వరలోనే తరిమి కొడతారని హెచ్చరించారు.తక్షణమే ఈ మాఫియాను అరికట్టకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు రవి యాదవ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ఏర్పాటుపై పోలీస్ స్టేషన్లో అవగాహన సదస్సు

### - సీసీ కెమెరాలతో నేరాలు అరికడదాం : ఎస్సై జగన్మోహన్



**లింగాల, మేజర్‌న్యూస్:** సీసీ కెమెరాలతో నేరాలను గుర్తించి, అరికట్టవచ్చని ఎస్సై జగన్మోహన్ అన్నారు.సిసి కెమెరాల ఆవశ్యకతపై లింగాల పోలీస్ స్టేషన్లో శనివారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చునని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో దోహద పడతాయని అన్నారు. ప్రస్తుతం లింగాలలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, అంతేకాకుండా అవి ఓల్డ్ వెర్షన్ లో ఉన్నాయన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, నేర పరిశోధనలో అణువుగా ఉండే నూతన విధానంలో గల సరికొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. నేరాల నియంత్రణ, యువత సక్రమమైన మార్గాలలో పయనించెందుకు సిసి కెమెరాలు అత్యవసరమని అన్నారు. దీనిద్వారా మోసపూరిత వ్యక్తులను సులువుగా గుర్తించవచ్చునని అన్నారు.మండల కేంద్రమైన లింగాల అన్ని గ్రామాలకు ప్రధాన కూడలిగా ఉందని కాబట్టి సీసీ కెమెరాలు తప్పనిసరి అని అన్నారు. ప్రతి ఒక్కరూ నేను సైతం అంటూ ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారస్తులు కూడా తమ దుకాణ సముదాయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు,మాజీ సర్పంచ్ లు,యంపిటిసి లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఉప కులాల సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి



**పాలమూరు మెజర్ న్యూస్ :** మాదిగ ఉపకులాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు, రాష్ట్ర అధ్యక్షులు శిరసానోళ్ల బాలరాజు ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి మాదిగ మాదిగ ఉపకులాల సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. విద్యాహక్కు చట్టం అమలు చేయాలని,అంబేద్కర్ అభయాసం కింద ప్రతి మాదిగ కుటుంబానికి 12 లక్షలు ఇవ్వాలని,పారిశుధ్య కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో టిఎంఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, కన్వీనర్ ఇటుక గోపి,యువసేన నాయకులు శివ, జంగయ్య, సత్యం,గండి బాలరాజ్, కత్తి ఉపేందర్, వెంకటయ్య వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎన్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.!



**శ్రీరంగాపూర్ మేజర్న్యూస్:** ఈరోజు శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో నాగసానిపల్లి క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లిక్రికెట్ టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించిన శ్రీరంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి. మొదటి బహుమతి ప్రదాత తూడి మేఘా రెడ్డి ( వనపర్తి ఎమ్మెల్యే) 25,000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. రెండవ బహుమతి సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు 20000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఏఐసీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి తృతీయ బహుమతి 15000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాములు యాదవ్, కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నాగౌడ్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షులు ఈశ్వరన్న , మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బోయ శ్రీనివాసులు గ్రామ కమిటీ అధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న , కంబలాపూర్ ఎంపీటీసీ ఎల్ల స్వామి మరియు నాగసానిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ చిన్న గోవిందు, పరశురామ్, కురుమూర్తి, బాలబ్రహ్మం, ఎన్ పి ఎల్ మేనేజ్మెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో బ్యాటరీలు చోరీ



**వడ్డేపల్లి మేజర్ న్యూస్** .మండల పరిధిలోని కొంకల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని దుండగులు పాఠశాల లోకి ప్రవేశించి ఆరు బ్యాటరీలను చోరీ చేశారు. పాఠశాలలో కంప్యూటర్లు నడిచేందుకు బ్యాటరీలను ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం పాఠశాల తలుపులు ధ్వంసం కావడాన్ని గుర్తించిన గ్రామస్తులు ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. పాఠశాలలకు వరుస సెలవులు ఉండడంతో దుండగులు ఎత్తుకెళ్లారు అని తెలియజేశారు. దీనిపై వడ్డేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కలిసికట్టుగా పని చేద్దాం..ఎంపీ స్థానాన్ని గెలుచుకుందాం

- వెన్నుపోటు రాజకీయాలు డీకే అరుణ కే చెల్లుబాటు
- ప్రజాపాలనతోనే ప్రజా సంక్షేమం - ఇచ్చిన ప్రతి గ్యారెంటీ పథకాన్ని అమలు చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డి







**చిన్నచింతకుంట మేజర్న్యూస్:** కార్యకర్తలు సమిష్టిగా పనిచేసే పాలమూరు ఎంపి స్థానాన్నిగెలుచుకుందా మని కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్.ఎస్ ఫంక్షన్ హాల్ లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి నేతృత్వంలో సిసీ కుంట, దేవరకద్ర, కౌకుంట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి చల్ల మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఓడించి,కాంగ్రెస్ పార్టీ ఓటేసి గెలిపించి పాలమూర్ ప్రగతి సాధించాలని అయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనజాతర పిలుపుతో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా గెలుపే లక్ష్యంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే కార్యకర్తలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటమని అయన హామీ ఇచ్చారు.పాలమూరు జిల్లా ఆత్మగౌరవ ప్రతీక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్డగోలుగా డికె అరుణ విమర్శించే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని అయన తీవ్రమైన స్వరంతో హెచ్చరించారు.కల్తీకల్లు వ్యాపారం,అక్రమ మైనింగ్,సారా దందాలతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడిన నువ్వా...!ప్రజా పాలన గురించి మాట్లాడేది అని ప్రశ్నించారు.నీకు కుటుంబ ప్రయోజనాలు తప్పా..!ప్రజల అభివృద్ధి పట్టవని అందులో భాగంగానే బిసి బిడ్డలైన వాకిటి శ్రీహరి,సరితమ్మలను ఓడించాలని భావించి సొంత బిజెపి పార్టీ అభ్యర్థులకు వెన్నుపోటు పొడిచి తమ్ముడిని,అల్లుడిని గెలిపించెందుకు కృషి చేసిందని అయన ఆరోపించారు. బిసిల వ్యతిరేకి డికె అరుణ ను ఓడించాలని అయన పిలుపునిచ్చారు.డికె అరుణ ప్రజాపాలనను 6 గ్యారంటీ పథకాలను ప్రశ్నించే ముందు 10 ఏండ్ల బిజెపి ప్రభుత్వ పాలనలో పెరిగిన వంటగ్యాస్ సిలిండర్ల ధరల పెంపు,రైతు నల్లచట్టాలు,నిరుపేద,మధ్య తరగతి ఉద్యోగులపై జీఎస్టీ దోపిడీ,నిరుద్యోగ యువతకు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలను ఇస్తామన్న బిజెపి మ్యానిఫెస్టోను గుర్తుకు తెచ్చుకొని మాట్లాడు అరుణమ్మ అని ఆయన తీవ్రంగా విమర్శించారు.ప్రజా పాలనలో మహిళలందరూ ఉచిత బస్సు ప్రయాణం ,ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల సహాయం పొందుతున్నారని, 32వేల నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చామని అరుణమ్మ కు ఏమి తెలుసని అయన విమర్శించారు.పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హొదా ఏమైందని..? రాజ్యాంగం మార్చే దిశగా ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల ఎత్తివేసే కుట్రాలేందుకని..? మత,కుల,ప్రాంతాల పేరిట విచ్ఛిన్నం ఎందుకని అయన ప్రశ్నించారు. దేశ సమగ్రత కోసం తపించే నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను పాలమూరు ఎంపి అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదించాలని అయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి గ్యారెంటీని తూచా తప్పకుండా అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు.పార్టీలో పాతవారితో పాటు కొత్తగా వస్తున్న వారితో సమన్వయం చేసి పార్టీ విజయానికి దోహదం చేసేలా కృషి చేస్తానన్నారు.గుడిలో లింగాన్ని మింగే అభ్యర్థి కావాలా..ఏ మచ్చలేని అభ్యర్థి కావాలో ప్రజలే తీర్చుకోవాలన్నారు. రాముడు అందరికీ దేవుడే కానీ రాముని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు.ఎన్నికలు పూర్తికాగానే పాలమూరు అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు.గ్రూపులను పక్కనపెట్టి గెలుపుకై కలిసికట్టుగా పనిచేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు.బూత్ లెవెల్ ఏజెంట్లు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారెంటీలను ప్రజలకు వివరించి ఓట్లు రాబట్టాలని జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో పిసిసి నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి ఆయా మండలాల అధ్యక్షులు నరేందర్ రెడ్డి ,అంజన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, కిషన్ రావు నరేష్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ మహమూద్ మాజి కో ఆప్షన్ జి.జి.పౌల్ నాయకులు ప్రదీప్ రెడ్డి. వట్టెం శివకుమార్. ఎద్దుల మధుసూదన్ రెడ్డి రంజిత్ రెడ్డి. అనిల్ రెడ్డి శివకుమార్. విజయసారథి రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. వెంకటేశ్వర రెడ్డి జగదీష్ ,వెంకటేష్ భారతమ్మ, ఎంపీటీసీ లక్ష్మణ్. జైపాల్ రెడ్డి. సురేష్ .శేఖర్. ప్రతాప్. జయరాజ్. గూడూరు శేఖర్. కమలాకర్. ధనంజయ్ పిలోగు.సంసోన్. ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం







**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని 25, 26, 2, 33, 24 వార్డులలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రామ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ప్రతి ఇంటికి గడపగడపకి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రామ్ మాట్లాడుతూ... మైనార్టీలకు పీఎం విశ్వకర్మ పథకంలో భాగంగా వనపర్తిలో మైనార్టీ లు అప్లై చేసుకోవడం జరిగిందని, భారతదేశంలో మైనార్టీలకు సంక్షేమ పథకాలు ఇవ్వడం నరేంద్ర మోడీ యొక్క గొప్పతనం అని ఆయన అన్నారు. నాగర్కర్నూల్ బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ, బిజెపి చిత్తారి ప్రభాకర్, నాయకులు సూరి బాలస్వామి ,రాజన్న సాగర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## భారాస పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మరికల్ నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రానికి చెందిన పలువురు భారాస పార్టీ నాయకులు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికల్ పట్టణానికి చెందిన ఉప సర్పంచి సీమ శివకుమార్, భారాస నాయకులు జోగు బొందాల మల్లేష్, నాగరాజు, ప్రవీణ్ కుమార్ రెడ్డి, దండు ఎల్లప్ప, మడ్డి రాజు, కమల్, బోయ అంజి, కుమ్మరి రాజు, నరేందర్, మహేందర్, పట్నం సిద్దు, తీలేరు కిషోర్, గద్దె గూడెం నరేష్, జోగు శ్రీను, ఎల్.కురుమూర్తి, ఆనంద్, లక్ష్మణ్, కిష్టప్ప, బాలరాజ్ వీరు భారాస పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పాలమూరు పార్లమెంటు సభ్యుడిగా నవాబ్‌పేట బిడ్డను మరోసారి గెలిపిద్దాం



**పాలమూరు మేజర్‌న్యూస్:** పాలమూరు పార్లమెంటు సభ్యుడిగా నవాబ్‌పేట మండల గురుకుంట గ్రామం నుంచి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జిల్లా వాసి స్థానికునిగా మన్నే శ్రీనివాస్ రెడ్డిని మరోసారి గెలిపిద్దాం అని బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు పిలుపునిచ్చారు. శనివారం పార్లమెంటు సభ్యుడు మన్నే శ్రీనివాస్ రెడ్డి నివాసంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత పది సంవత్సరాలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరోసారి ప్రజలకి గుర్తు చేయాలని సూచించారు. మన్నే శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసి మండల లో అధిక మెజారిటీని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి నాగిరెడ్డి ప్రతాప్ మెండె లక్ష్మయ్య శ్రీనివాస్ గండు చెన్నయ్య చందర్ నాయక్ మండల బీఆరెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించాలి

### - ఎంఈఓ లక్ష్మణ్ నాయక్



**పానగల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో రుచికరంగా అందించాలని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ఆదేశించారు. శనివారం ఆయన సాధారణ తనిఖీలలో భాగంగా మండల పరిధిలోని కేతేపల్లి భగత్ సింగ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఆయన పరిశీలించారు, విద్యాశాఖ సూచించిన మెనూ ప్రకారంగా వంట ఏజెన్సీలు విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలన్నారు, అనంతరం ఆయన పాఠశాల తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు, కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

# పనిచేసే కార్యకర్త పిలిస్తే పలుకుతా

### - పాలమూరు పార్లమెంటు అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** కార్యకర్తలు పార్టీకి పట్టుకొమ్మలు అని పాలమూరు పార్లమెంటు అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తన గెలుపు కోసం కృషి చేసిన వారికి ఎప్పుడు పిలిచినా పలుకుతానని అధిక మెజారిటీతో నవాబ్ పేట మండలం నుంచి రావాలి అని కోరారు. వచ్చే మే నెలలో జరగనున్న పార్లమెం ట్ ఎన్నికలు పురస్కరించుకొని శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సారథ్యంలో రానున్న రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి టికెట్ల కేటాయింపులు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. మండలంలోని ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ నెల రోజులు కష్టపడి పనిచేసి మీ మండలం నుంచి అధిక మెజారిటీ తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ దొండ్లపల్లి గ్రామం నుండి నవాబ్ పేట్ వరకు డబల్ రోడ్డు. మిడ్జిల్ మండలంలో కొత్తూరు నుంచి కొత్తపల్లి వరకు డబల్ రోడ్డు సాంక్షన్ చేయించడం జరిగిందన్నారు. గడిచిన 3 నెలల్లోనే జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల కోసం 160 కోట్లు నిధులు తీసుకొచ్చానని అన్నారు. మండలంలోని హన్మసానిపల్లి గ్రామంలో పాఠశాలకు సీఎస్ఆర్ ఫౌండేషన్ కార్యకలాపాల ద్వారా తన స్నేహితునితో 7.50 లక్షలు పాఠశాల అభివృద్ధి కోసం ఇవ్వడం జరిగిందన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో ప్రతి పాఠశాలకు ఏఈలు, ఎంపీడీవో లు పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు టాయిలెట్స్ గాని, అదనపు తరగతి గదులు గాని నిర్మాణాల కోసం బడ్జెట్ అంచనా వేయడం జరుగుతుందన్నారు. వంశన్నకి మన నియోజకవర్గ తరపున 50 వేల మెజార్టీ ఇస్తానని మాట ఇచ్చానని అన్నారు. నవాబ్ పేట్ మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేసి ఈ మండలం నుంచి 10వేల పైగా మెజార్టీ తగ్గకుండా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలమూరు పార్లమెంటు ఎన్నికల ఇంచార్జి, స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర అధ్యక్షుడు శివ సేన రెడ్డి మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య రాష్ట్ర అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ జిల్లా అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ దారా భాస్కర్ డీసీసీ ఉపాధ్యక్షుడు రంగారావు మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షబ్బీర్ అలీఎస్టీసెల్ అధ్యక్షుడు బంగ్లా రవి జిల్లా ఆదివాసీ గిరిజన నాయకులు లింగం నాయక్ నీల్య నాయక్ నవాజ్ రెడ్డి కోట్ల రాజేష్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మీనాక్షి బంక మల్లేష్ మైనారిటీ నాయకులు హజహర్ అలీ ఖాజా మైనోద్దీన్ మాజీ సర్పంచ్ అంతయ్య అమ్మాపూర్ నర్సింహులు బంక ఆంజనేయులు రవిందర్ రెడ్డి భూపాల్ రెడ్డి ఆనంద్ సురేష్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం జిల్లా కేంద్రానికి కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి రాక



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** సోమవారం జిల్లా కేంద్రానికి కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి రానున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించనున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపుకై పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు కల్వకుర్తి ,అచ్చంపేట, నాగర్ కర్నూల్, కొల్లాపూర్ ,వనపర్తి ,అలంపూర్ ,గద్వాల అసెంబ్లీ నియోజకవర్గాల బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొనే సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపు కోసమై తీసుకోవాల్సిన ఎన్నికల ప్రణాళికలు వాటిని క్షేత్ర స్థాయిలో అమలు పరిచేలా బూత్ కమిటీ అధ్యక్షులకు మార్గ నిర్దేశం చేయనున్నారని ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు పి. రాములు, ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ , నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు, డి. నారాయణ,పి. రామచంద్ర రెడ్డి, పార్లమెంట్ ప్రభాకర్ ఎడ్ల అశోక్ రెడ్డి , కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మరియు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొనే ఈ సమావేశానికి బూత్ కమిటీ అధ్యక్షులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు.




# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మరికల్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. శనివారం నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో డిఆర్ఎఫ్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీగా గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం పాలమూరు పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నెం శ్రీనివాసరెడ్డికి శాలువాలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య, లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ ఆర్, టిఆర్ఎస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహా గౌడ్, ఎంపీటీసీ మాధవి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : అలంపూర్, ఉండవెల్లి, కేటిదొడ్డి, అలంపూర్, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757